సంక్షేమ సారథి వైఎస్ జగన్‌పై అంతులేని అభిమానం

వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించి సంక్షేమ సారథిపై అంతులేని అభిమానాన్ని చాటుకున్నారు. వైఎస్ జగన్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.



పామర్రులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బర్త్ డే కేకును కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి భవిష్యత్‌లో అంతా మంచి జరగాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. వైఎస్ జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, రమాదేవి, కో–ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసరావు, రత్నకుమారి, మహేష్, నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీరామిరెడ్డి, అప్పిరెడ్డి, హుస్సేన్, రవి, మురళీ, కె.రాణి, వెంకటేశ్వరరావు, పెయ్యలరాజు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

మండలంలో వైఎస్సార్ సీపీ అధినేత మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును మాజీ ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ కట్ చేశారు. అనంతరం లయన్స్ కార్యాలయంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, నాయకులు రామచంద్రరరావు, సర్పంచ్‌లు రాధిక, గంగాభవాని, వెంకటేశ్వరరెడ్డి, నాయకులు శ్రీనివాసరావు, రాజేంద్ర, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఎలకుర్రులో మాజీ సర్పంచ్ భట్టు నాగమల్లేశ్వరీ ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మొవ్వలో..

మొవ్వ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మొవ్వ మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెదపూడి–కూచిపూడి ప్రధాన కూడలిలో మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, పార్టీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, నాయకులు శ్రీనివాసరెడ్డి, అమర్, రాంబాబు, పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కొతవరం, గుడ్లవల్లేరులో శనివారం నిర్వహించారు. జగన్ బర్త్ డే కేకులను కట్ చేశారు. చిన్నారులకు కేకులు, స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల మహిళా అధ్యక్షురాలు పడమటి సుజాత, పార్టీ జిల్లా ప్రధాన కార్య



మొవ్వ మండలం కూచిపూడిలో వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు



కొతవరంలో కేక్‌ను కట్ చేస్తున్న మహిళా అధ్యక్షురాలు సుజాత

దర్శి కోటప్రోలు నాగు, పార్టీ యువజన మండలాధ్యక్షుడు గుదే రవి, నాయకులు రంగారావు, అనిల్, రాజు, ప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: తక్కెళ్లపాడులో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు తనయులు వినయ్‌కుమార్, శ్యామ్ ఫణికుమార్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి.యేసుబురాజు, సర్పంచ్ సుధారాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు నిఘంటువులు

పామర్రు: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ నాయకుడు దొంతిరెడ్డి శ్రీరామిరెడ్డి సౌజన్యంతో పామర్రు టౌన్, కొండిపర్రు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలోని చిన్నారులకు నిఘంటువులను శనివారం పంపిణీ చేశారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు స్వీట్ల పంపిణీ

పమిడిముక్కల: మండలంలోని కపిలేశ్వరపురం, వీరంకిలాకు, కృష్ణాపురం, చోరగుడి, ఐనపూరు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ తొలుత పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులతో కలసి అనిల్‌కుమార్ వైఎస్ జగన్ బర్త్‌డే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా స్వీట్లను నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టి పుట్టినరోజు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుడివాడలో సేవా కార్యక్రమాలు

గుడివాడరూరల్: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 11వ వార్డులో మైనార్టీ సెల్, సంచార జాతుల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ సయ్యద్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పార్టీ అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి కేక్‌ను కట్ చేశారు. 35వ వార్డు వరలవీధిలో పార్టీ అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక భయ్యావారివీధిలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు కార్యాలయంలో జరిగిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని పలు చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ కొర్నిపాటి గణపతి, నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, ఎస్సీసెల్ నాయకుడు వెంపటి సైమన్, నాయకులు షేక్ బాజీ, తులిమిల్లి యేషయ్య, అంజనేయప్రసాద్, తోట రాజేష్, అల్లం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



గుడివాడలో హనుమంతరావు కార్యాలయంలో కేక్‌ను కట్ చేస్తున్న నాయకులు

మండల పరిషత్ కార్యాలయంలో..

పమిడిముక్కల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కాసాని వేద సుప్రజ కేక్ కట్ చేసి ఎంపీటీసీలకు, సర్పంచ్‌లకు పంచారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ముదినేపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, పార్టీ ముదిరాజ్ సంఘం విభాగం అధ్యక్షుడు కోమటి విష్ణువర్ధన్, నాయకులు వెంకటేశ్వరరావు, సుధాకరరెడ్డి, వెంకటరమణ, పుట్టి సుబ్బారావు, వసంతరావు, రాధా, అల్లాభక్షు, కోటేశ్వరరావు, పృథ్వీ పాల్గొన్నారు.

నందివాడలో..

నందివాడ: మండలంలోని లక్ష్మీనరసింహపురంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మరియమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు రంగమ్మ, తమ్మినేని రామేశ్వరరావు, నాగూర్, దాంబాబు, రంగారావు, పెద్దిరాజు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో..

భూషణగుళ్ల(పెదపారుపూడి): మండలంలోని భూషణగుళ్లలోని బోస్ బొమ్మ వద్ద వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం వైఎస్సార్ సీపీ నాయకుడు ఆల రమేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చేబ్రోలు సుజాత, నాయకులు పాల్గొన్నారు.

మహేశ్వరపురంలో ..

మహేశ్వరపురంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారంనిర్వహించారు. ఎంపీపీ గోగం సురేష్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూల్పూరి హరీష్, సర్పంచ్ జువ్వనపూడి రాజు, మాజీ సర్పంచ్ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీల ఆధ్వర్యంలో..

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు మండలం గరికపర్రు గ్రామం దక్షిణ హరిజన వాడకు చెందిన వ్యవసాయ కూలీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని శనివారం పొలం గట్టున జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ జగనన్న సీఎంగా ఉన్న సమయంలో తమకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించి ఆదుకున్న దేవుడు అని పేర్కొన్నారు.

లింగవరం గ్రామంలో..

గుడివాడరూరల్: మండలంలోని లింగవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ గద్దె పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, నాయకులు పండు, సత్యనారాయణ, రామనపూడి సర్పంచ్ మురళీ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన వేడుకలు



కైకలూరులో కేక్ కట్ చేస్తున్న డీఎన్నార్, కారుమూరి సునీల్‌కుమార్



కైకలూరు మండలం రాచపట్నంలో వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుక

కైకలూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నియోజకవర్గంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఆధ్వర్యంలో ఆటపాక నుంచి కై కలూరు పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్లమెంటు ఇన్‌చార్జి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఇరువురూ బైక్‌లను నడుపుతూ ర్యాలీలో ఉత్సాహం నింపారు. సంతమార్కెట్ వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి వైఎస్ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీలు రామిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ముదిరాజ్‌ల సంఘ అధ్యక్షుడు కోమటి విష్ణువర్ధన్, నాయకులు వీరరాజు, సంధ్య, నాగరాజు, మురళీకృష్ణ, ఏసుబాబు, రమేష్, ఎస్‌కే.రఫీ, కుమారస్వామి, జయమంగళ కాసులు, రామారావు, వెంకటేశ్వరరావు, రవికుమార్, ఏసేబురాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉత్సాహంగా..

ఆటపాక శివారు జాన్‌పేట యూత్ ఆధ్వర్యంలో వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథులుగా డీఎన్నార్ కుమారులు వినయ్, శ్యామ్ హాజరయ్యారు. ఎంపీటీసీ సభ్యురాలు బాలమ్మ, సతీష్, మదన్, సుధాకర్, రాము, రాజశేఖర్ పాల్గొన్నారు. కైకలూరు ఉర్దూ పాఠశాలలో పార్టీ నాయకు అబ్దుల్ హమీద్, దండే రవిప్రకాష్ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. రాచపట్నంలో వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుక సర్పంచ్ మంగారావు, ఎంపీటీసీ సభ్యురాలు కృష్ణ వేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు మురళీ, శ్యామలరాజు, నానీ, లక్ష్మణరావు పాల్గొన్నారు.



నందివాడ మండలంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



తోట్లవల్లూరులో కేక్‌ను కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



పామర్రు మండలంలో నిఘంటువులను పంపిణీ చేస్తున్న దాత శ్రీరామిరెడ్డి



ముదినేపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



గుడివాడ శాంతి వృద్ధాశ్రమంలో వస్త్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

క్లుప్తంగా

చట్టాలపై అవగాహన ఉండాలి



గుడ్లవల్లేరు: మహిళలకు తమకు సంబంధించిన చట్టాలపై అవగాహన ఉండాలని 11వ అదనపు సివిల్ జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్.వాసుదేవ్, సీనియర్ మహిళా న్యాయవాదులు కమలామృతం, ప్రమీల, ఎం.లక్ష్మి, సంధానకర్తగా న్యాయవాది మహ్మద్ రఫీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ విజయసారథి, తహసీల్దార్ లోకరాజు, ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

మోడల్ పేపర్ల పంపిణీ

మండవల్లి: కానుకొల్లు హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థి సురేష్‌కుమార్ ఆర్థిక సహకారంతో యూటీఎఫ్ మోడల్ పేపర్లను శనివారం అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెటీరియల్ అందజేయడం అభినందనీయం

గుడివాడరూరల్: తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజుల్లో బండి గోవర్ధనరావు తన తండ్రి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం 250 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని గుడివాడ తాలూకా ఎస్ఐ ఎన్.చంటిబాబు అన్నారు. స్థానిక ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయుడు గోవర్ధనరావు మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా అందజేసిన స్టడీ మెటీరియల్‌ను ఎస్ఐ శనివారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం నరసమాంబ, న్యాయవాది రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు

పామర్రు: స్థానిక సోమేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.50,674 వచ్చినట్లు ఆలయ మేనేజర్ జన్ను వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక ఆలయంలో హుండీ కానుకలను శనివారం గుడివాడ దేవదాయ శాఖ తనిఖీ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో లెక్కింపు జరిగింది. మూడు నెలలకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. అదేవిధంగా మండలంలోని కురుమద్దాలి చెన్న కేశవ స్వామి ఆలయం హుండీ కానుకలను లెక్కించగా రూ. 42,017 ఆదాయం లభించిందని మేనేజర్ పేర్కొన్నారు.

సమావేశాలకు హాజరు కాని వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

పమిడిముక్కల: మండల పరిషత్ సమావేశాలకు హాజరు కాని మండల స్థాయి అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఎంపీడీఓ దేవరపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. మూడు నెలలకోసారి జరిగే సమావేశాలకు అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలన్నారు. సమావేశానికి వివిధ కారణాలతో రాలేకపోయినప్పుడు ఎంపీపీ అనుమతి తీసుకుని తమ ప్రతినిధిని పంపాలని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ కాసాని వేద సుప్రజ అధ్యక్షతన మండల పరిషత్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి పంచాయతీలో ఒక చెరువు ఉపాధి పనులకు కేటాయించాలని ఏపీఓ లక్ష్మీరెడ్డి సర్పంచ్‌లను కోరారు. ఎంఈఓ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, కో–ఆప్షన్ సభ్యుడు దియానత్ అలీ పాల్గొన్నారు.

హైందవ శంఖారావ సభను విజయవంతం చేయాలి

మండవల్లి: విజయవాడ సమీపంలోని గన్నవరంలో వచ్చే నెల 5న నిర్వహించనున్న హైందవ శంఖారావం మహాసభను విజయవంతం చేయాలని శనివారం ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. గన్నవరం, అప్పాపురం, మొఖాసాకలపూడి, పుట్లచెరువు, కానుకొల్లు, పెనుమాకలంక గ్రామాల్లో వారు ప్రచారం నిర్వహించారు.

ఆదర్శ సంఘాలుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

గుడ్లవల్లేరు: ఆదర్శ గ్రామ సంఘాలుగా తీర్చిదిద్దటమే విజన్ బిల్డింగ్ లక్ష్యమని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నర్రా సత్యభామ అన్నారు. గుడ్లవల్లేరు సత్యనారాయణ స్వామి ఆలయ కల్యాణ మండపంలో శనివారం ఆదర్శ గ్రామ సంఘాలను తీర్చి దిద్దేందుకు వార్షిక కార్యాచరణను చేసుకున్నారు. జిల్లా రీసోర్సు పర్సన్ ఏసుదాసు, శ్రీదేవి, మహంకాళరావు, ఏపీఎం సీహెచ్.మహంతయ్య పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి

గుడ్లవల్లేరు: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను అంగలూరు ప్రభుత్వ జిల్లా డైట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు గణితంపై క్విజ్ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు వినయ్‌కుమార్, మోహినీకుమారి, లయన్స్ చైర్మన్ శశికళ, వై.పి.సి.ప్రసాద్ పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సు కోసం గ్రామ సభలు

ముదినేపల్లి రూరల్: రైతుల శ్రేయస్సు కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. ముదినేపల్లి సచివాలయం వద్ద రెవెన్యూ గ్రామసభ శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించి వివరాలు సక్రమంగా లేనందువల్ల ఆచరణలో అనేక అవస్థలు పడుతున్నారన్నారు. వీటిని సవరించి సమస్యలు పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దార్ సుభానీ, ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: మండలంలోని కొవ్వాడలంక, మణుగునూరులో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ కే గోపాల్ మాట్లాడుతూ రెవెన్యూ రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకే ఈ సదస్సులను చేపట్టినట్లు తెలిపారు. ఆర్ఐ శ్రావణి, వీఆర్వో వెంకటేష్, సర్పంచ్‌లు జయమంగళ తిరుపతి వెంకన్న, మొగనాటి తులసీరత్నం పాల్గొన్నారు.

మొవ్వలో..

కోసూరు(మొవ్వ): భూ సమస్యలను సత్వర పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మొవ్వ మండల ప్రత్యేక అధికారి డి.విజయవర్ధనరావు సూచించారు. మొవ్వ మండలం కోసూరులో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు ఇచ్చారు. తహసీల్దార్ కే మస్తాన్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ పి.జగన్‌మోహన్‌రావు, మండల సర్వేయర్ కిషోర్‌బాబు, ఆర్ఐ విజయదుర్గ పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం ఆచరణీయం

గుడ్లవల్లేరు: ఏసుక్రీస్తు చూపిన మార్గం ఆచరణీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అంగలూరు శనివారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన విచ్చేసి కేక్‌ను కట్ చేశారు. తొలుత కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు.

ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలి

పామర్రు: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా అన్నారు. మండలంలోని కొండిపర్రు శివారు డీపీ గూడెంలో సెమీక్రిస్మస్ వేడుకలను శనివారం నిర్వహించారు. స్థానిక యలమర్రు రోడ్డులోని ఏఎస్‌ఎం హైస్కూల్లో సెమీక్రిస్మస్ వేడుకలను నిర్వహించామని ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. అదేవిధంగా స్థానిక హితమ్ స్కూల్ ఆవరణలో కళాపీఠం, పీటీపీఎఫ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీ కృష్ణ, పీఠం కార్యదర్శి నందిపాటి హేమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మొవ్వలో..

మొవ్వ: స్థానిక హోలీ స్పిరిట్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆర్‌సీఎం చర్చి ఫాదర్ జాకబ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీస్తు జననం గురించి వివరించారు. స్కూల్ కరస్పాండెంట్ ఫిలోమిన సేమ్స్, ప్రిన్స్‌పాల్ హెలెన్ గ్లాడిస్ పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ఆదర్శం

పామర్రు: ఏసు క్రీస్తు బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని పామర్రు సీఐ సుభాకర్ పేర్కొన్నారు. స్థానిక అసీస్సీ హైస్కూల్లో శనివారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఎంఈవో–2 పద్మవాణి, పాఠశాల కరెస్పాండెంట్ సిస్టర్ రోజీ థామస్, ప్రిన్సిపాల్ వలసా సబాస్టియన్ పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడరూరల్: గుడివాడ వీకేఆర్ అండ్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాల్లో శనివారం సెమీక్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. తొలుత ఎల్ఈఎఫ్ జొన్నపాడు పాస్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ హెచ్‌వీ ప్రసాదరావు, కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, అకడమిక్ డైరెక్టర్ బి.కల్యాణ్‌కుమార్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి మహిళల ఉసురు తప్పదు

కైకలూరు: పథకాల పేరుతో మోసానికి పాల్పడిన కూటమి ప్రభుత్వానికి మహిళల ఉసురు తప్పక తగులుతుందని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. వైఎస్ జగన్ పుట్టిన రోజు కార్యక్రమాల అనంతరం కైకలూరు పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అనేక పథకాలు అమలు చేసి మహిళలకు అండగా నిలిచామన్నారు. 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1,500 ప్రతి నెలా అందిస్తానని ఎన్నికల్లో చంద్రబాబు వాగ్దానం చేసి ఇప్పుడు మోసం చేశారన్నారు. కూటమి పాలన ఆరు నెలల్లో రూ.15,600 కోట్ల విద్యుత్ భారం ప్రజలపై మోపుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీల కరెంటు రాయితీలు ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో మండవల్లి ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, నాయకులు వీరరాజు, నాగరాజు, రామారావు పాల్గొన్నారు.


విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలి

కైకలూరు: విద్యార్థులు చదువుతోపాటు సృజనాత్మకంగా ఆలోచించి నూతన ఆవిష్కరణలతో దేశం గర్వించే శాస్త్రవేత్తలుగా తయారు కావాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక నేషనల్ స్కూల్ సైన్స్ ఫెయిర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన పలు ప్రాజెక్టులను ఆయన తిలకించారు. కరస్పాండెంట్ గురజాడ చంద్రమోహన్‌ను ఆయన అభినందించారు. ఎంపీపీ అడివి కృష్ణ, తహసీల్దారు ఎండీ ఇబ్రహీం, కైకలూరు రూరల్ సర్కిల్ సీఐ రవికుమార్, ఎంఈఓ శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది గురజాడ ఉదయశంకర్ పాల్గొన్నారు.

అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలి

గుడివాడరూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యల పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలని కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక నెహ్రూచౌక్‌లో శనివారం అంబేడ్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్‌ఎఫ్ఐ నాయకుడు సమరం, ప్రముఖ న్యాయవాది వీరాబత్తిన సుధాకర్, ఐద్వా కార్యదర్శులు పి.రజని, బి.అరుణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్సీపీ రెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ ఉపాధ్యక్షుడు ఆర్.కొండ తదితరులు పాల్గొన్నారు.

రోలర్ స్కేటింగ్‌లో ప్రతిభ



గుడివాడరూరల్: రోలర్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో విద్యాలయ విద్యార్థిని కాంస్య పతకం సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ శనివారం తెలిపారు. ఇటీవల కోయంబత్తూర్‌లో జరిగిన నేషనల్ రోలర్ స్కేటింగ్ పోటీల్లో తమ స్కూల్ విద్యార్థిని కాకి కారుణ్యశ్రీ కాంస్య పతకం, మిక్స్‌డ్ క్యాండెట్ విభాగంలో రజిత పతకాలు సాధించినట్లు తెలిపారు. అంతకు ముందు మంగళగిరిలో జరిగిన రోలర్ స్కేటింగ్ పోటీల్లో కారుణ్యశ్రీ బంగారు పతకం సాధించిందన్నారు. మరో విద్యార్థిని మనోజ్ఞ కూడా బంగారు పతకాన్ని సాధించిందని తెలిపారు.